E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 160 (కాంప్లిమెంటరీ కాపీ) 28-03-2024 పేజీలు : 8

Digital Edition

**దేశవ్యాప్తంగా పలు షిప్పింగ్ కంపెనీల ఆఫీసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రెండు రోజులుగా తనిఖీలు చేపట్టింది. ఈడీ తనిఖీల్లో భారీగా నగదు లభ్యమైంది. ఈ సోదాల్లో వాషింగ్ మెషీన్‌లో పెద్ద మొత్తంలో నగదు దొరికినట్టుఅధికారులు వెల్లడించారు. విదేశీ మారకద్రవ్య చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణల కాప్రికార్ని యన్ షిప్పింగ్ లాజిస్టిక్స్, దాని డైరకర్లు, అనుబంధ సంస్థల్లో ఈడీసోదాలు చేపట్టింది.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనిఖీల్లో లెక్కల్లో చూపని ₹2.54 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. ఈ నగదులో కొంత భాగాన్ని వాషింగ్ మెషీన్‌లో దాచిపెట్టినట్లు అధికారులు గుర్తించారు. దాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.**

# ఇదే.. మనీ లాండరింగ్



## వాషింగ్ మిషన్‌లే క్యాష్ లాకర్స్

- షిప్పింగ్ ఆఫీసుల్లో ఈడీ దాడులు
- 1800 కోట్ల అక్రమ లావాదేవీలు గుర్తింపు
- వాషింగ్ మేషీన్ల నుంచి కోట్లాది రూపాయిలు వెలికితీత
- 47 బ్యాంక్ ఖాతాల్లో లెక్కచూపని నగదు
- షెల్ కంపెనీలతో సింగపూర్‌కు పెద్ద మొత్తంలో తరలింపు

### హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో సోదాలు..

ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, కురుక్షేత్ర, కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో ఉన్న కాప్రికార్నియన్ షిప్పింగ్ లాజిస్టిక్స్ కంపెనీ, దాని డైరెక్టర్లు విజయ్ కుమార్ శుక్లా, సంజయ్ గోస్వామి, లక్ష్మీటన్ మారిటైమ్, హిందూస్తాన్ ఇంటర్నేష నల్, రాజ్‌నందిని మెటల్స్ లిమిటెడ్, స్టావర్ట్ అల్లాయ్స్ ఇండియా, భాగ్యనగర్ స్టీల్స్, వినాయక్ స్టీల్స్, వశిష్ఠ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సంస్థల డైరెక్టర్లు, భాగస్వాములు సందీప్ గార్గ్, వినోద్ కేడియా, ఇతరుల ఇళ్లు, కార్యాలయ్యాల్లో ఈడీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది.

### షెల్ కంపెనీలు

కాప్రికార్నియన్ షిప్పింగ్ లాజిస్టిక్స్ కంపెనీ, లక్ష్మీటన్ మారిటైమ్, తమ అసోసియేట్లతో కలిసి సింగపూర్‌కు చెందిన సంస్థలకు బోగస్ సరకు రవాణా, దిగుమతులు చేసినట్లు ఈడీ గుర్తించింది. దీంతో పాటు అక్రమంగా రూ.1,800 కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నగదును అక్రమ మార్గాల ద్వారా సింగపూర్ తరలించారు. నేహా మెటల్స్, అమిత్ స్టీల్ ట్రేడర్స్, ట్రిపుల్ ఎమ్ మెటల్ అల్లాయ్స్, హెచ్‌ఎమ్ఎస్ మెటల్స్ మొదలైన షెల్ కంపెనీల సహాయంతో ఈ లావాదేవీలు జరిగాయని ఈడీ తెలిపింది.

### ₹ 1800 కోట్ల అక్రమ లావాదేవీలు

సింగపూర్‌కు చెందిన గెలాక్సీ షిప్పింగ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హారిజోన్ షిప్పింగ్ సంస్థలకు అనుమానాస్పదంగా ₹ 1,800 కోట్ల మేర విదేశీ చెల్లింపులు చేసినట్లు అందిన సమాచారంతో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈడీ సోదాల సమయంలో పలు కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, లెక్కలు చూపని ₹2.54 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. ఈ సంస్థలకు చెందిన 47 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశామని ఈడీ పేర్కొంది. వీటిల్లో వశిష్ఠ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వినాయక్ స్టీల్స్ లిమిటెడ్, భాగ్యనగర్ లిమిటెడ్ హైదరాబాద్‌కు చెందిన కంపెనీలున్నాయి. ఈ సంస్థలు విదేశాలకు భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

# ఛతీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోయిస్టుల మృతి**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో బుధవారం ఉదయం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బాసగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చీపురు భట్టి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు, మావోయిస్టులు తారసపడడంతో ఎదురు కాల్పుల్లో జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక డిప్యూటీ కమాండర్ సహా ఆరుగురు నక్సలైట్లు చనిపోయారు. వీరిలో ఒక మహిళా నక్సలైట్ కూడా ఉంది. ఇక.. అవతలివైపు నుంచి కాల్పులు ఆగిపోయిన తర్వాత భద్రతాబలగాలు వెళ్లి పరిశీలించగానక్సల్స్ మృతదేహాలు కనిపించాయి. ఘటనా స్థలంలో కనిపించిన ఆరుగురి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టులకు సంబంధించిన మారణాయుధాలు, పేలుడు పదార్థాలను కూడా రికవరి చేసుకున్నారు. వాటిని సీజ్ చేసిన పోలీసులు, మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

# 3,30, 13, 318

## తెలంగాణలో మొత్తం ఓటర్లు

### కొత్త ఓటర్ల నమోదుకు ఇంకా చాన్స్



తెలంగాణలో 9 లక్షల 14 వేల 354 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఇప్పటి వరకు ఓట్ల తొలగింపు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక.. మొత్తం 7 లక్షల 31 వేల 573 మంది వివరాలు సవరించినట్లు చెప్పారు. నూతనంగా ఓటరు నమోదుతోపాటు ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజక వర్గానికి మార్చుకునేందుకు ఏప్రిల్ 15 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

### మొత్తం ఓటర్లు 3, 30, 13, 318 మంది

రాష్ట్రంలో తాజా సవరణ అనంతరం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 30 లక్షల 13 వేల 318కి చేరింది. ఓటర్లలో పురుషులు ఒక కోటీ 64 లక్షల 14 వేల 693 మంది కాగా మహిళలు కోటీ 65 లక్షల 95 వేల 896 మంది. ట్రాన్స్ జెండర్లు 2 వేల 729 మంది ఉండగా.. 15 వేల 472 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల యువ ఓటర్లు 8 లక్షల 72 వేల 116 మంది ఉండగా.. 85 ఏళ్ల దాటిన వారు లక్ష 93 వేల 489 మంది, దివ్యాంగులు 5 లక్షల 26 వేల 286, ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 3 వేల 409 మంది ఉన్నారు.

### కోడ్ అమలుతో సీరియస్ యాక్షన్

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా. 38 కోట్ల 12 లక్షల రూపాయల విలువైన నగదు, నగలు, మద్యం, డ్రగ్స్, వస్తువులు స్వాధీనం చేసుకున్నాం అని వికాస్ రాజ్ తెలిపారు.

# వీహెచ్ అలక

**బుజ్జగించిన రేవంత్**



**హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) సీఎం రేవంత్‌రెడ్డిని కలి శారు. ఇటీవల ఆయన ఖమ్మం లోక్‌సభ టికెట్‌ను ఆశించారు. తనకు దక్కే అవకాశం లేదని సమాచారం అందడంతో అలకబూనారు. గత కొన్నిరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఇటీవల మీడియా ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న రేవంత్ నేడు విహెచ్‌నుతనవద్దకు పిలిపించుకున్నారు.. ఆయనను బుజ్జగించారు...సీనియర్లు,మార్గ నిర్దేశకులు ఇలా అలిగితే ఎటా ఉంటూ సుతిమెత్తగా విహెచ్ కు క్లాస్ పీకారు.. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు.
వీహెచ్‌కు అన్నివిధాలా అండగా ఉంటానని ఈ సందర్భంగా విహెచ్ కు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.



# ఆ మూడు చోట్లా మాదే గెలుపు

**సమీక్ష సమావేశంలో కేటీఆర్ ధీమా**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజిత్ రెడ్డికి బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు.

### రంజిత్‌రెడ్డికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం..

2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారని,. అయినా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని కేటీఆర్ గుర్తుచేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామన్నారు. రంజిత్ రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి ద్రోహం చేశారన్నారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. . గత ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కంటే తానే ఎక్కువ అనుకొని వేరే పార్టీలోకి వెళితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు అని ఆయన చెప్పారు. ఒక పార్టీ కంటే తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో ఎక్కువ రోజులు ఉండలేరంటూ విమర్శించారు.

### వాళ్లు ఏకమైతే.. పార్టీ శ్రేణులు కలిసిపోతాయా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి కలిసిపోయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసి పోతారు అనుకుంటే అది వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొందని అంటూ చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదన్నారు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఏప్రిల్ 13వ తేదీన కేసీఆర్ బహిరంగ సభ ఉంటుంది అని కేటీఆర్ వెల్లడించారు.

### కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం..

సామాజిక సమీకరణాల రీత్యా బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుందని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజుల తోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని పేర్కొన్నారు.



**దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఏడు దశల్లో జరగనుంది. మొదటి దశలో 17 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది అయితే.. బీహార్‌లో మాత్రం నామినేషన్ల గడువు గురువారం వరకు ఉండనుంది.**

# ఎలక్షన్ ఫస్ట్ ఫేజ్

## ముగిసిన నామినేషన్ల పర్వం

### తమిళనాడులో 39 స్థానాలకు పోలింగ్

తమిళనాడులోని మొత్తం 39 పార్లమెంట్ నియోజకవర్గాల్లో మొదటి దశలోనే పోలింగ్ జరగనుంది. రాజస్థాన్‌లో 12 సీట్లు, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్‌లో 5, అస్సాంలో 5, మహారాష్ట్రల్లో5 లోక్‌సభ స్థానాల్లో బుధవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుంది. బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయలో 2, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ కాశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలో ఒక్కో స్థానానికి తొలి దశలో పోలింగ్ జరగనుంది. ఇక.. బీహార్ మినహా మిగిలిన ప్రాంతాల్లో రేపు నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 30 చివరి తేదీ. ఏప్రిల్ 19న 102 స్థానాల్లో పోలింగ్ జరగనుంది.

### కూటములు.. అగ్రనేతల ప్రచారం

మొదటి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఎన్డీఏ, ఇండియా కూటములు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బీజేపీ అగ్రనేతలు ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డాతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎన్డీఏ తరపున పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ ఇండియా కూటమి తరపున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్నారు.



# సామాన్యులకూ న్యాయసేవలందాలి

● సీనియర్ న్యాయవాదులు కృషిచేయాలి ● కోర్టుల్లో మౌలిక వసతులు కల్పించాలి ● 'ఈ-కోర్టు'లనూ వినియోగించుకోవాలి ● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ● హైకోర్టు నూతన భవనానికి శంకుస్థాపన

**హైదరాబాద్,** సామాన్య ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పులు రావాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్‌లో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీజేఐ చంద్రచూడ్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో కోర్టులు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని వివరించారు. అనంతరం మారిన కాలంతో పాటు కోర్టుల్లోనూ అనూహ్యమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. దేశంలో యువత వేగంగా మార్పులు కోరుకుంటోందని, న్యాయ వ్యవస్థలోని యువత సంఖ్య నానాటికీ పెరుగుతుండటం ఆనంద దాయకమన్నారు. దేశ వ్యాప్తంగా కింది కోర్టులలోనే కాదు రాష్ట్ర హైకోర్టుల్లోనూ మౌలికసౌకర్యాల కొరత ఉందన్నారు. నూతన హైకోర్టు నిర్మాణానికి రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో నుంచి 100 ఎకరాలు కేటాయించడంలో చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజేను అభినందించారు. నూతన హైకోర్టు భవనంలో స్త్రీలు, దివ్యాంగుల వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాలుండాలని సూచించారు. అన్ని వసతులలో హైకోర్టు నిర్మాణం చేపట్టాలన్నారు.

### సీనియర్లు కృషి చేయాలి

న్యాయవ్యవస్థ విలువలు మరింత పెంపొందేలా సీనియర్ న్యాయవాదులు కృషిచేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిలుపునిచ్చారు. యువ న్యాయవాదులకు ఆదర్శంగా ఉంటూ సీనియర్ న్యాయవాదులు న్యాయవ్యవస్థలో కీలకంగా మారాలన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వాడుకోవాలని, ఇటీవల ఈ-కోర్టు పథకంలో భాగంగా పలుచోట్ల ఈసేవా కేంద్రాలు ఏర్పాటయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నర్సింహా, జస్టిస్ పి.వి. సంజయ్‌కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నేతలు ఎవరు కూడా ఈ కార్యక్రమంలో హాజరుకాలేదు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**తిరుమల,** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా॥ డి.వై. చంద్రచూడ్ బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ప్రధాన న్యాయమూర్తికి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అధికారులు శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను అందజేశారు.

## ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్

మైనార్టీ సోదరులతో సరదా ముచ్చట



**హైదరాబాద్,** రసూల్‌పురాలో జరిగిన ఇఫ్తార్ విందులో భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. గన్ బజార్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లింలు హాజరయ్యారు. వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. మైనార్టీ సోదరులతో కలిసి సరదాగా గడిపారు. కేటీఆర్‌తో సెల్ఫీలు, పోటోలు దిగేందుకు స్థానికులు ఉత్సాహం చూపించారు.

## తొలిరోజు టెట్‌కు 4,050 దరఖాస్తులు

● వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు ● టెట్ రాయాలంటే టీచర్లకు ముందస్తు అనుమతి అవసరంలేదు

**హైదరాబాద్,** టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) దరఖాస్తుల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజు మొత్తం 4050 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పేపర్-1కు 1593, పేపర్-2కు 2062, రెండూ పేపర్లకు దరఖాస్తు చేసుకున్న వారు 395 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తు ఫీజు చెల్లించింది మాత్రం 4305 మంది. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. తొలిరోజు సాయంత్రం కొంత సమయం వరకు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. కాస్త ఆలస్యంగా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనట్లు అభ్యర్థులు తెలిపారు. దీంతో దరఖాస్తు చేసుకుందామనుకున్న అభ్యర్థులకు నిరాశే మిగిలింది. 2016లో జరిగిన టెట్ వివరాలు వెబ్‌సైట్‌లో చూపించడంలేదని అభ్యర్థులు పేర్కొన్నారు. 2017 జూలై 23న టెట్ జరగగా వెబ్ సైట్‌లో మాత్రం 2017 డిసెంబర్ అని ఉందని తెలిపారు. దీంతో అభ్యర్థులు కొంత ఇబ్బందులు పడ్డారు. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు ఆన్‌లైన్‌లో జరగనున్న విషయం తెలిసిందే.

### టీచర్లకు ముందస్తు అనుమతి అవసరం లేదు...

ఇదిలా ఉంటే టీచర్లు కూడా టెట్‌ను రాస్తున్నారు. అయితే టెట్ రాసే టీచర్లకు ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి అవసరంలేదని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఈమేరకు బుధవారం స్పష్టం చేశారు. టీచర్లకు పదోన్నతులు కల్పించేందుకు టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. దాంతో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు, స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్‌ఎంగా పదోన్నతి పొందాలంటే టెట్‌లో క్వాలిఫై కావడం తప్పనిసరి అయ్యింది. దీంతో ఉపాధ్యాయ ఉద్యోగార్థులతో పాటు ప్రభుత్వ టీచర్లు సైతం పదోన్నతుల కోసం టెట్ రాయాల్సిన అవసరం ఏర్పడింది.

# మెదక్‌కు మధు భువనగిరికి చామల

ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నియోజక వర్గాల అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టింది. ఈనెల 31న మరోసారి జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఈ నాలుగు నియోజక వర్గాల పేర్లను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ నియోజక వర్గాలకు ముగ్గురేసి సీనియర్ నేతలు టికెట్‌ల కోసం పోటీ పడుతుండటంతో మరోసారి కులంకశంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. బుధవారం సాయంత్రం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యులుగా ఉన్న మంత్రి ఉత్తమ్ ఈ సమావేశానికి హాజరై కసరత్తులో పాల్గొంచుకున్నారు. ఎన్నికల కమిటీ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన 8 నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు సమాయత మైనా ఆయా నియోజక వర్గాలలో టికెట్ల కోసం పోటీపడుతున్న ఆశావాహుల సంఖ్య పెరగడంతో ఎటువంటి నిర్ణయం తీసుకోలేక పోయింది. మంగళవారం రాత్రి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో 8 నియోజక వర్గాల అభ్యర్థులపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ ఇప్పటి వరకు ప్రకటించిన మూడు జాబితాలలో నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవి, పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ సికింద్రాబాద్ దానంనాగేందర్, మల్కాజిగిరి సునీతా మహేందర్‌రెడ్డి, చేవెళ్ల గడ్డం రంజిత్ రెడ్డి, మహబూబ్‌నగర్ వంశీచంద్‌రెడ్డి, జహీరాబాద్ సురేష్ షెట్కర్, నల్గొండ కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్‌లను ఎంపికి చేసినట్లు తెలిసింది.

ఖమ్మం స్థానాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సతీమణి నందిని ఆశిస్తుండగా మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్‌రెడ్డి కూడా ఈ సీటు కోసం గట్టి ప్రయత్నం చేశారు. మరో మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్, వ్యాపారవేత్త రాజేంద్రప్రసాద్ కూడా ఖమ్మం స్థానం కోసం హస్తినలో మకాం వేసి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్ కూడా ఖమ్మం లోక్‌సభ కోసం దరఖాస్తు చేసుకుని ఇక్కడి నుంచి బీసీలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. వరంగల్ లోక్‌సభకు పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్రంలోని మూడు ఎస్‌సీ రిజర్వ్‌డ్ నియోజక వర్గాలు నాగర్ కర్నూల్, పెద్దపల్లి స్థానాలను మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవి, గడ్డం వంశీకృష్ణకు ఇవ్వడంతో వరంగల్ లోక్‌సభను మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని పీసీసీ ప్రతిపాదించింది. రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గం జనాభా అధికంగా ఉండటంతో అన్ని రాజకీయ పక్షాలు రెండు లోక్‌సభ సీట్లను ఈ సామాజిక వర్గానికి చెందిన నేతలకు కట్టబెట్టి ఒక స్థానాన్ని మాలలకు కేటాయిస్తూ వస్తుండటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులలో వరంగల్ స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వడం అనివార్యంగా మారింది. ఈ వర్గానికి చెందిన దొమ్మాటి సాంబయ్య, రామగల్ల పరమేశ్వర్ టికెట్ రేసులో ముందు వరుసలో ఉండగా, ఇటీవలే బీఆర్ఎస్‌లో సిట్టింగ్ ఎంపీగా ఉండి, ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన పసునూరి దయాకర్‌తో పాటు మరో ఇద్దరు మహిళా నేతలు టికెట్ కోసం ప్రయత్నించారు. కరీంనగర్ స్థానానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు సీనియర్ నేతలు పోటీ పడ్డారు. ఒకదశలో ఈ స్థానాన్ని తీన్మార్ మల్లన్నకు కేటాయించాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ స్థానాన్ని ప్రవీణ్‌రెడ్డి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోసం త్యాగంచేశారు. అప్పట్లోనే కరీంనగర్ లోక్‌సభ టికెట్ ఇస్తానంటూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం ప్రవీణ్‌రెడ్డికి భరోసా ఇచ్చింది. ఈ పరిస్థితులలో ప్రవీణ్‌రెడ్డికి టికెట్ కేటాయిస్తారా? లేక బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సామాజిక వర్గానికి చెందిన మల్లన్న పేరును ఖరారు చేస్తారా? అన్నది తేలాల్సి ఉంది.





### సికింద్రాబాద్ సీటుపై పునరాలోచన

సికింద్రాబాద్ సీటును బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ప్రకటించిన కాంగ్రెస్ నాయకత్వం, ఇప్పుడు పునరాలోచనలో పడినట్టుగా తెలుస్తోంది. దానం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే పోటీకి సిద్ధపడడం ఒక కారణమైతే పార్టీ నిర్వహించిన ఫ్లాష్ సర్వేలో దానం నాగేందర్ గ్రాఫ్ సరిగా లేదని తేలింది. పైగా పార్టీలు మారి పాత గూటికి రెండోసారి తిరిగొచ్చిన దానం నాగేందర్‌కు స్థానిక నాయకత్వం, కార్యకర్తల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో అధిష్టానం దానం అభ్యర్థిత్వాన్ని పునఃపరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ సీటును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న నేతకు కేటాయించాలన్న డిమాండ్లు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్‌లో చేరిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు. దానంను మార్చే పక్షంలో బొంతు రామ్మోహన్‌ను పరిగణలోకి తీసుకుంటారా లేదంటే.. ముందు నుంచీ పార్టీలో ఉన్న నేతల్లో ఇంకెవరినైనా పరిగణలోకి తీసుకుంటారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే పార్టీలో మొదటి నుంచి ఉన్న నేతల్లో ఆడిటర్ బోనుమల్ల వేణుగోపాల స్వామి ప్రస్తుతం ఢిల్లీలోనే అధిష్టానం పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. దానం నాగేందర్‌ను మార్చే పక్షంలో తనకే సీటు కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. పెండింగులో ఉంచిన కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలతో పాటు సికింద్రాబాద్ స్థానంపై కూడా అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుని తదుపరి జాబితాలో అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం ఉంది.

## 10లక్షల ఫోన్లు ట్యాపింగ్ అబద్ధం... ఒకరిద్దరివే జరిగుండొచ్చు!

● అదీ దొంగపనులు చేసేవారివే అనుకుంటా ● రేవంత్ చెబుతున్నదంతా అబద్ధం, అవాస్తవం ● ఆయన లీకు వీరుడే.. పనివంతుడు కాదు ● ట్యాపింగ్‌పై దమ్ముంటే విచారణ చేయించు ● ప్రజలకు వాస్తవాలు తెలియజేయండి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ ● మల్కాజిగిరిలో పోటీచెయ్ తేల్చుకుందాం! ● సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ ● ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్తారు ● కేటీఆర్ ఆరోపణ



**హైదరాబాద్,** రేవంత్‌రెడ్డిపై భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ ఓ లీకు వీరుడు అన్నారు. ఆయనకు ఏది చేతకాదు, లీకులు ఇవ్వడం, బురదజల్లడం, అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించడం మాత్రమే రేవంత్ వల్ల అవుతాయంటూ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. 10 లక్షల మంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని... అందులో వాస్తవం లేదన్నారు. ఒకరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేస్తే చేసి ఉండవచ్చునని... అవి దొంగపనులు చేసేవారివి అనుకుంటానని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దమ్ముంటే విచారణ జరిపించుకోవాలని సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డి ఓ లీకువీరుడంటూ ధ్వజమెత్తారు. విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

### బీజేపీ గూటికి రేవంత్‌రెడ్డి.. ఆ ఎమ్మెల్యేలతో వెళ్లడం పక్కా

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. బీజేపీతో అంతర్గత ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమంటూ జోస్యం చెప్పారు. 30 నుంచి 40 మంది ఎమ్మెల్యేలతో బీజేపీలో రేవంత్ చేరబోతున్నారని వెల్లడించారు. అవసరమైతే భారాస నుంచి 5 నుంచి 6 మంది ఎమ్మెల్యేలను తీసుకువెళ్లేందుకు స్కెచ్ సిద్ధం చేసుకున్నారని కేటీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతున్నట్లు సూచనలు ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని, ఆ రెండు పార్టీలకు ఓటు వేయొద్దని సూచించారు. కాంగ్రెస్‌కు వేసినా బీజేపీకి వేసినట్లేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పార్టీలు మారడం కొత్తేమి కాదంటూ కేటీఆర్ మండిపడ్డారు.

### మల్కాజ్‌గిరిలోనే ఇద్దరం పోటీ చేద్దాం రా..

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మల్కాజ్‌గిరిలో పోటీ చేద్దాం రావాలని మరోసారి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌కు దమ్ముంటే ఒక్కసీటైనా గెలవాలని ఈ మధ్య రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తున్నారని.. అక్కడా ఇక్కడా ఎందుకు? ఆయన సిట్టింగ్ సీటు.. మల్కాజ్‌గిరిలోనే ఇద్దరం పోటీ చేద్దామన్నారు. తాను పోటీ చేద్దామని చెబితే, రేవంత్ రెడ్డి ఉలుకుపలుకు లేదని విమర్శించారు. నామినేషన్లకు ఇంకా సమయం ఉందని ఆయనకు దమ్ముంటే చెప్పాలన్నారు. తాను పోటీకి సిద్ధమని వెల్లడించారు.

రేవంత్ రెడ్డికి నరుకుడు.. ఉరుకుడు తప్ప ఏదీ చేతకాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో పాల్గొని మాట్లాడిన ఆయన.. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. అసలు రేవంత్ రెడ్డి... మోడీ మనిషా? లేక రాహుల్ గాంధీ మనిషా? అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డికి వేసే ప్రతి ఓటు మోడీకి వేసినట్లే అవుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరడం ఖాయమని జోస్యం చెప్పారు.

### బీజేపీది విషం చిమ్మడం.. కాంగ్రెస్‌వి అబద్ధాలు

ఈటల రాజేందర్ మంచి డైలాగ్స్ కొడతాడని, అవి చూసి ఓట్లు వేయవద్దని మల్కాజ్‌గిరి ఓటర్లను కేటీఆర్ కోరారు. గత పదేళ్లలో తెలంగాణకు ప్రధాని మోడీ ఏం చేశారో ఈటల చెప్పాలని నిలదీశారు. ఈటల తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాయకులే ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ విషం చిమ్ముతుంటే, కాంగ్రెస్ అబద్ధాల మాటల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పక్కకు పోయి ఆరు గారడీలు తెరపైకి వచ్చాయన్నారు.

## ఉదయం స్నాక్స్‌తో టీ.. రాత్రి పప్పన్నం!

● తీహార్ జైల్లో ఎమ్మెల్సీ కవిత మెనూ ఇది



**హైదరాబాద్/ఢిల్లీ** మద్యం కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ తీహార్ కారాగారంలో ఉన్న సంగతి తెలిసిందే. కవిత జైలుకు వెళ్లి ఒకరోజు గడిచింది. విశ్వసనీయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. జైలులోని 6వ నంబర్ విభాగంలో మరో ఇద్దరు మహిళా ఖైదీలతో కలిసి కవిత ఉంటున్నారు. బుధవారం ఉదయం స్నాక్స్‌తో పాటు టీ తాగారని, మంగళవారం రాత్రి అన్నం, పప్పుతో భోజనం చేశారని సమాచారం. తనతో పాటు జైలులో ఉన్న మరో ఇద్దరు మహిళా ఖైదీలకు కూడా కవిత ఆహారం వడ్డించారని, జైలులో తొలిరోజున పుస్తక పఠనంతో పాటు టెలివిజన్‌ను వీక్షించారని చెబుతున్నారు. టీ, ఆహారం, టీవీ చూసే సమయాలు ఇతర ఖైదీల మాదిరిగానే కవితకూ ఉంటాయని జైలు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. కవిత ప్రత్యేకంగా నిర్దిష్ట వసతులు ఏమీ డిమాండ్ చేయలేదని జైలు వర్గాలు వివరించాయి. నిబంధనల ప్రకారమే ఆమెకు వస్తువులను అందజేస్తామని వివరించారు. ఇదే కేసులో అరెస్టయి తీహార్ జైల్లో మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్ ఉన్నారు. సిసోడియా జైలు నంబర్ 1, సంజయ్ సింగ్‌కు జైలు నంబర్ 2ను కేటాయించారు. మరో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆప్ నేత సత్యేంద్ర కుమార్‌ను ఏడో నంబర్ జైలులో ఉంచారు. ఢిల్లీ మద్యం కేసులో కవితకు వచ్చేనెల 9 వరకు రౌజ్ అవెన్యూ కోర్టు రిమాండ్ విధించింది. ఆమె తరపు లాయర్లు మంగళవారం బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. త్వరలోనే కోర్టు తన నిర్ణయం వెల్లడించనుంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు ఐటీ నజర్... ఈడీ ఆరా!

● నిందితుల అక్రమార్జనపై ఫోకస్
● ట్యాపింగ్‌లో రూ.600 కోట్లకుపైగా
● లావాదేవీలు జరిగినట్లు గుర్తింపు
● ఎఫ్ఐఆర్ స్వాధీనం చేసుకున్న ఏసీబీ, ఈడీ, ఐటీ అధికారులు
● మనీలాండరింగ్‌పై దర్యాప్తు షురూ
● నిందితుల ఆస్తుల జప్తుకు చాన్స్
● మరో ఐదు రోజులు కస్టడీకివ్వండి
● కోర్టులో పోలీసుల పిటిషన్... తీర్పు రిజర్వ్
● ఎస్ఐబీలో మాజీ పోలీసుల పాత్రపై విచారణ

**హైదరాబాద్,** ట్యాపింగ్ కేసులో నిందితులు వందలాది కోట్ల రూపాయలు కొల్లగొట్టిన వైనంపై ఈడీ, ఐటీ, ఏసీబీలు రంగంలోకి దిగాయి. ట్యాపింగ్ కేసులో నిందితులు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌లతో పాటు ఏఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుల ఆస్తులపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈక్రమంలో మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఏఎస్పీ భుజంగరావులు ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు అధికారులు గుర్తించారు. ఈక్రమంలో ట్యాపింగ్ కేసులో కీలక నిందితుల స్థిరచరాస్తులపై విచారణ చేపట్టేందుకు ఒకవైపు పోలీసులు విచారణ సాగిస్తుండగా, మరోవైపు ఈడీ, ఐటీ, ఏసీబీలు సైతం రంగంలోకి దిగి తమదైనశైలిలో విచారణ చేపడుతున్నాయి. ఇందులో భాగంగా ఈ కేసులో నిందితులలో ఏఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌రావుల ఆదాయానికి మించి ఆస్తుల కేసు కోణంలో ఏసీబీ విచారణ సాగిస్తోంది. అలాగే ఫోన్ ట్యాపింగ్‌లో దాదాపు రూ.600 కోట్ల మేరకు లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలడంతో ఈడీ అధికారులు మనీలాండరింగ్ అంశంపై విచారణ సాగిస్తున్నారు. మరోవైపు నిందితుల ఆస్తులు, ఆదాయాలపై ఎంతమేరకు పన్నులు చెల్లించారన్న విషయాలపై ఐటీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఇందులో భాగంగా నిందితుల పేర్లపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్థిరాస్తులను గుర్తించేందుకు రిజిస్ట్రార్ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయనున్నట్లు తెలియవచ్చింది.

### ఎఫ్ఐఆర్ స్వాధీనం

నగదు లావాదేవీలు, చెల్లించిన పన్నులు, మనీలాండరింగ్ విషయాలపై విచారణ చేపట్టేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌ను ఐటీ, ఈడీ, ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ట్యాపింగ్ కేసులోని నిందితులకు చెందిన ఆస్తులపైనా విచారణ చేపట్టనున్నారు. తాజాగా ఐదు రోజుల కస్టడీలో భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌రావులు అక్రమంగా ఆర్జించిన ఆస్తులపైనా ఐటీ, ఈడీ, ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులోని నిందితులు రాధాకిషన్‌రావు, భుజంగరావులు ఓ ఎమ్మెల్సీ అండదండలతో పలు వివాదాస్పద భూముల క్రయవిక్రయాలలో అధికార దుర్వినియోగం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా మరోసారి కస్టడీలో నిందితుల నేరాంగీకార వాంగ్మూల పత్రంలో ఆస్తుల వివరాలను సైతం పొందుపరిచేందుకు పోలీసులు సమాయత్తమౌతున్నారు. ఈ పత్రాల ఆధారంగా ఈడీ, ఐటీ, ఏసీబీ అధికారులు తమ విచారణను వేగవంతం చేయనున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వివరిస్తున్నారు. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేసేందుకు ఏసీబీ, ఐటీ, ఈడీ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నట్లు తెలియవచ్చింది. ఈక్రమంలో 2018 నుంచి నిందితుల ఆదాయాల, ఐటీ శాఖకు చెల్లించిన పన్నుల వివరాలను ఈడీ అధికారులు పరిశీలిస్తున్నారు.

### కస్టడీ తీర్పు రిజర్వ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల పోలీసు కస్టడీపై నాంపల్లికోర్టు తీర్పు రిజర్వ్‌చేసింది. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలతో పాటు మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఐదు రోజుల పాటు కస్టడీకి కోరుతూ పంజాగుట్ట పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణలో కస్టడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని నిందితులు తరపు న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. నిందితుల తరపు న్యాయవాది వినతిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించి, విచారణ వాయిదా వేసింది. ఈ మేరకు బుధవారం తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం కస్టడీ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రణీత్‌రావును ఇప్పటికే ఓసారి కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించిన పోలీసులు, ఈ కేసుకు సంబంధించి కీలక వివరాలను రాబట్టారు. ఇప్పుడు నిందితులందరినీ ఒకేసారి ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశముందని భావించిన పోలీసులు, అదనపు ఎస్పీలు సహా ప్రణీత్‌రావు కస్టడీ కోసం పిటిషన్ వేశారు. ఈ వ్యవహారంపై నిందితుల తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు.

ఎస్ఐబీ కార్యాలయం కొందరు మాజీ పోలీసుల అక్రమాలకు అడ్డాగా మారినట్లు విచారణాధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ఎస్ఐబీ 15 మంది అధికారులు చెప్పుచేతుల్లో నడిచిందని, పోలీసు శాఖలో పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్ఐబీ కంట్రోల్ చేసినట్లుగా విచారణలో తేలింది.



రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్ఐబీ నడిచిందని, మరో ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీలు ఎస్ఐబీని అడ్డాగా చేసుకుని అడ్డగోలుగా ఆర్జించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఉద్యోగం నుంచి రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డీఎస్పీలు అక్కడే తిష్టవేసి ప్రణీతరావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని తేలింది. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు సీఐలు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబీలో మొత్తం 38మంది సిబ్బందితో ప్రణీత్‌రావు ప్రత్యేక రూమ్ నడిపాడని, ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. కాగా రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారని, సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్‌రావుకి సహకరించిన మాజీ పోలీసులందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు

### మరింత లోతైన విచారణ

చంచల్‌గూడ జైలులో ఉన్న నిందితులు భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌లను మరింత లోతుగా విచారించేందుకు ఐదు రోజుల కస్టడీ కోరారు. ముఖ్యంగా ఈ కేసులో రాజకీయ నేతల ప్రమేయంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. ఫోన్ ట్యాపింగ్‌ను తమ సొంత అవసరాలకు వాడుకున్న వైనంపైనా విచారణ చేయనున్నారు. ఈ కేసులో కీలకమైన ముగ్గురు నిందితులను అయిదు రోజుల కస్టడీలోకి తీసుకొని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## సొంతగూటికి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**హైదరాబాద్,** మాజీ మంత్రి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన జక్కుల చిత్తరంజన్ దాస్ సొంతగూటికి చేరుకున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో చిత్తరంజన్ దాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి లో తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీఆర్‌పై పోటీ చేసి విజయం సాధించి ఆయన ప్రభంజనం సృష్టించారు. 2018లో కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరిన చిత్తరంజన్ దాస్ గతేడాది సెప్టెంబర్‌లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున జడ్చర్ల నుంచి పోటీకి దిగారు. తాజాగా ఆయన బుధవారం మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు.

## కేరళ సీఎం కుమార్తెపై ఈడీ కేసు

**కొచ్చి:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌తో పాటు మరి కొందరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అక్రమ నగదు చలామణి కింద కేసు నమోదు చేసింది. ఆమెకు చెందిన ఐటీ సంస్థకు ఓ ప్రైవేట్ కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో కేసు నమోదు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుపై విచారణకు సంబంధించి వీణాతో పాటు మరికొంత మందికి త్వరలో సమన్లు జారీ చేయనుంది.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి







**ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చి27 (చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ తీగల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునాయకులు బేర బాల్ కిషన్, భూపాల్ రెడ్డి, ఆకుల అరవింద్ చామల శైలజా రెడ్డి,లింగస్వామి గౌడ్ ,పగడాల ఎల్లన్న ,యాదవ రెడ్డి ఆలయ కమిటీ ఆలయ కమిటీ నుండి రమేష్ మరియు దేవాలయ ధర్మకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## గోపాల్ రెడ్డి ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు :**గుర్రంపోడు మండలం పాశంవారిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు సమాచారం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ మునుకుంట్ల రాజశేఖర్ రెడ్డి గోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు

## కేటీఆర్.. సిఎం రేవంత్‌ను విమర్శిస్తే నాలుక కోస్తాం

### - మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :** మాజీ మంత్రి కేటీఆర్‌పై మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు అయిపోగానే రేవంత్ రెడ్డి బీజేపీలో చేరుతారని రాజకీయంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నావని ఫైర్ అయ్యారు.ఇంకోసారి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. బుధవారం ఆమె ఒక ప్రకటనలో వెల్లడించింది. మా సీఎం కాదు ముందు మీ బావ (హరీష్ రావు) బీజేపీలోకి పోకుండా చూసుకోమని ఎద్దేవా చేశారు.



లిక్కర్ స్కామ్ కేసులో మా చెల్లిని అరెస్ట్ చేయొద్దని ఢిల్లీ వెళ్లి వాళ్ళ కాళ్ళు మొక్కి వచ్చింది నువ్వని విమర్శించారు. బావ, బామర్ధులు ఢిల్లీ వెళ్లి బీజేపీతో మంతనాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. చెల్లిని అరెస్ట్ చేయద్దని చెప్తే అవినీతికి పాల్పడ్డారని మిమ్మల్ని మోదీ పట్టించుకోలేదన్నారు.కేటీఆర్ కుటుంబం గురించి రాష్ట్ర ప్రజలకే కాదు దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. తెలంగాణా రాగానే రాష్ట్రాన్ని దోచుకొనికి నిన్ను మీ నాన్న కేసీఆర్ అమెరికా నుండి రప్పించి మంత్రిని చేశాడని అన్నారు. అన్నీ అవినీతి పనులు బయట పడుతాయని ఇష్టమునట్లు మాట్లాడుతున్నారు. మీ అవినీతి సోమ్మంతా కక్కించే వరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఊరుకోవని హెచ్చరించారు. మీరు పదేండ్లుగా ఎంత దోచుకున్నారో విచారణ జరుగుతుందని ఎన్నికలు అయిపోగానే కేటీఆర్, కేసీఆర్, హరీష్ రావు అందరు జైలుకి పోవడం ఖాయమన్నారు. పదేళ్ల పాటు దుర్మార్గమైన పనులు చేసిన మీకు శిక్ష తప్పదని ఆమె హెచర్చించారు.

## హరీశ్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నడు

### మహిళా కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్, కేఎల్ఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ కేతిరెడ్డి శకుంతలరెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :** మాజీ మంత్రి హరీశ్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని మహిళా కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్, కేఎల్ఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ కేతిరెడ్డి శకుంతలరెడ్డి మండిపడ్డారు. పంటనష్టంపై బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఫైర్? అయ్యారు.ఒకరేమో 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంటున్నారని, హరీశ్ మాత్రం 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెబుతున్నారన్నారు. ఆయన ఏ లెక్కల ఆధారంగా ఈ వివరాలు చెబుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. బుధవారం ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడారు. హరీశ్ రావు అబద్ధాలు చెప్పి రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని, బాధ్యత గల మనిషిగా నిజాలు మాట్లాడాలని హితవు పలికారు. 10 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 40 వేల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం జరిగిందనేది వాస్తవమన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామని చెప్పారని ఆమె అన్నారు. పంట నష్ట జరిగినప్పుడు సర్వేల ఆధారంగా పరిహారం చెల్లిస్తారని ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన హరీశ్ రావుకు తెలియదా? అని ఆమె ప్రశ్నించారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై డీజీపీకి ఫిర్యాదు



- ఎన్నికల్లో నా ఫోన్ ట్యాపింగ్ చేశారు
- దొంగ ఓట్లు, ఫోన్ ట్యాప్ ద్వారానే సబితా గెలిచారు
- మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుతో కలిసి
- డీజీపీ రవిగుప్తాకు అందెల శ్రీరాములు ఫిర్యాదు

**ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్ 27 (చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల్లో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. ఇవాళ డీజీపీ కార్యాలయంలో డీజీపీ రవి గుప్తాను కలిసి ఫోన్ ట్యాపింగ్ పై.... మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుతో కలిసి అందెల శ్రీరాములు యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... మాజీ మంత్రి సబితమ్మ పోలీసులను అడ్డం పెట్టుకుని నాఫోన్ ను ట్యాపింగ్ చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో దొంగ ఓట్లు, నా ఫోన్ ట్యాప్ ద్వారా గెలిచారని.. అయినా నైతిక విజయం నాదేనన్నారు. ఉప ఎన్నికలు సహా సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నాయకుల ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు శ్రీరాములు యాదవ్. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, వెంకటేశ్ సహా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ కు 26 మంది ఎన్నిక

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

### - వైద్యాధికారి డాక్టర్ మాధురి, సిహెచ్వో చంద్ర ప్రకాష్



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ :** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాధురి,సిహెచ్వో చంద్ర ప్రకాష్, ఒప్తాలమిక్ ఆఫీసర్ జవహర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 32 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 26 మంది శుక్లాల వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ లోని పుష్పగిరీ కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని అన్నారు.వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్ చెయ్యడమే కాకుండా,భోజనాలు అన్ని రకాల వసతులు కల్పిస్తూ మూడు రోజులు హాస్పిటల్ లోనే ఉంచుకొని కంటి అద్దాలు ఇచ్చి ప్రభుత్వ వాహనంలో కుల్కచర్ల హాస్పిటల్ లో దింపడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ యాదమ్మ,విజయలక్ష్మి,సుజాత జంగమ్మ,ఫార్మసిస్ట్,రమేష్,అటెండర్ శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్,ఆయ లింగమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

### - జనసేన పార్టీ సీనియర్ నాయకులు.. చందు నాయక్

**ప్రజా గొంతుక మార్చి 27 దేవరకొండ ప్రతినిధి :** సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్లగొండ దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నేలకు ఒక ప్రాణాలు గాల్లో గలుస్తున్నాయి అందులో దేవరకొండ నియోజకవర్గం గిరిజన లంబాడి ప్రాంతం గర్భిణీ స్త్రీలను సీరియస్ అయ్యేంతవరకు పట్టించుకోకపోవడం సీరియస్ అయిన తర్వాత ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకోకపోతే నల్గొండ హైదరాబాద్ కు పంపియడం మార్గమధ్యలో నిండు ప్రాణాలు పోవడం జరుగుతుంది మొన్న ఆదివారం రోజున ఆరోగ్యంతో ఉన్న సాలి గర్భవతి పండంటి బిడ్డను జన్మనిచ్చి సంతోషంగా ఉండాల్సిన సమయంలో కడుపునొప్పి ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తనకు డాక్టర్లు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం వహించడం ఆ గర్భిణికి మహిళకి ఫిట్స్ రావడంతో హైదరాబాద్ పంపడం జరిగింది మార్గమధ్యలో మల్లేపల్లి దాటగానే ప్రాణము వదిలేసింది ప్రభుత్వ ఆసుపత్రిలో పురుగుల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రాణంతో బయట పడతామని నమ్మకం లేకుండా పోయింది అధికారులు పర్యటించే సమయంలో పూలతో డెకరేషన్తో ఆరాటాలతో హంగామా చేస్తారు తప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎమర్జెన్సీతో సరిపడా సదుపాయాలు లేకపోవడంతో గిరిజన లంబాడి పేద బిడ్డలు ప్రైవేట్ హాస్పిటల్ లో చూపిచ్చుకోలేక గిరిజన ప్రజలు లబోదిబో అంటూ ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప ప్రాణాలు



కాపాడడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరం సర్ది చిన్న చిన్న వాటికే పరిమితం ఏదైనా టైఫాయిడ్ మలేరియా డెంగు లాంటివి వస్తే మాత్రం ప్రైవేట్ తప్పడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు నామమాత్రంగానే పనిచేస్తున్నారు కనుక పై అధికారులు చొరవ తీసుకొని వస్తున్న నిధులు ఏంటి ఉండాల్సిన సదుపాయాలు ఉండే విధంగా వచ్చే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నయమయ్యే విధంగా అధికారులు పట్టించుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ అన్నారు

## చేవెళ్లలో భారీ బహిరంగ సభ

- ఏప్రిల్13వ తేదీన చేవెళ్లలో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్
- బీసీ బిడ్డను గెలిపించుకోవడమే లక్ష్యంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్27 (చిక్కిరి శ్రీకాంత్) :** తెలంగాణ భవన్లో.. చేవెళ్ల పార్లమెంటు స్థానం గెలుపునకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, ఎమ్మెల్సీలు వాణీ దేవి, ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ (వికారాబాద్), పైలెట్ రోహిత్ రెడ్డి(తాండూరు), కొప్పుల మహేష్ రెడ్డి(పరిగి), రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర నాయకులు పి.కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిఅర్ ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్లో చేరిన ఎంపీ రంజిత్ రెడ్డి పైన కేటీఆర్ ఘాటైన కామెంట్స్ రంజిత్ రెడ్డి ఎవరో మన పార్టీ సీటు ఇచ్చి, గెలిపించుకున్న తర్వాతనే ప్రపంచానికి తెలిసింది 2019 లో రాజకీయాలకు కొత్త అయినా పార్టీలో ఉన్న, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి ఆయనను గెలిపించారు రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత కూడా ఇచ్చాము, నియోజక వర్గంలో స్వేచ్ఛ ఇచ్చాం ఈ ఎన్నికల్లో పోటీ చేయను అని పార్టీ ముందు అశక్తతను వ్యక్త్యం చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటాను అని చెప్పి , కేవలం అధికారం, ఆస్థుల కోసమే రంజిత్ రెడ్డి బిఅర్ఎస్ పార్టీని విడిచి ద్రోహం చేశారు పార్టీ సీనియర్ నాయకురాలు%ూ% రంజిత్ రెడ్డి తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి%ూ% అరెస్టు చేసిన రోజే.. ఆయన నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరిన స్వార్థపరుడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారు గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెళితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన%ూ% మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం చేవెళ్ల నియోజకవర్గంలో 13వ తేదీన కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసిన పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని

# జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పకడ్బందీగా ఏర్పాట్లు

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక ఏర్పాట్లపై జిల్లా పరిధిలోని అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అచ్చంపేట పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉప ఎన్నిక నిర్వహణ పోలింగ్ ఏర్పాట్లపై మౌలిక వసతులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఆర్వోలు, నోడల అధికారులు సమన్వయంతో పనిచేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణంలో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 319 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 101 మంది ఓటర్లు, కొల్లాపూర్ నియోజకవర్గంలో 67 మంది ఓటర్లు, అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 72 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పైకా భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల రూమ్ నెంబర్ 5 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి బి సెక్షన్ రూమ్ లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ హాల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు అందించిన సేవల ఫలితమే ఎమ్మెల్యే పదవి

- నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే నాయకునికే ప్రజాదరణ
- ప్రజల నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేస్తా
- ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం,లక్ష్మీదేవిపల్లి ) :** ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితంగాలో తనని ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ హమాలీ కాలనిలో గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునికి ప్రజాదరణ లభిస్తుందని ఇటీవల జగిరిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయని అన్నారు. అహంకారంతో విర్రవీగే నాయకున్ని, ప్రజా ప్రతినిధిని జనం ఆదరించారని అన్నారు. పేద ప్రజలు, కార్మికులు, కర్షకులకోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజలపక్షమే వహిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిస్కారంకోసం అనునిత్యం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికారపార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోనని పునరుద్ఘాటించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో మునుపెన్నడూలేని విధంగా వందరోజుల్లోనే రూ.ఐదు కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎలుక రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సారయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, నాయకులు బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఖమ్మం జిల్లా ముందంజ



**ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి :** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్(టీజీపి ఏ ) తిరుమలాయపాలెం మండల కమిటీ ఎన్నిక. ఖమ్మం జిల్లాలో మండల కమిటీల నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు ఫౌండర్ యాదయ్య పౌండర్ సభ్యులు జాన్ కుమార్ ఆశీర్వాదంతో,రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోటా.లోకేష్ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకాల విజయకుమారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. ఈ సమావేశంలో విజయకుమారి మాట్లాడుతూ టిజిపిఎ 2016 లో ఏర్పడినది. గురుకులాల భద్రత మన భాధ్యత అనే నినాదంతో బిసి,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,జనరల్,ప్రభుత్వ, ప్రైవేట్ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య,మంచి ఆరోగ్యం,పౌష్టికాహారం మౌళిక సదుపాయాలు,ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వంతో పనిచేస్తుంది అన్నారు. టిజిపిఎ విద్యార్థులతో,తల్లిదండ్రులతో,సిబ్బందితో సానుకూలంగా పనిచేస్తుంది అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర. చిట్టిబాబు మాట్లాడుతూ టైం టాలెంట్ ట్రెజర్ ఇవ్వాలి. తొందర్లో గ్రామ కమిటీలు కూడా వెయ్యాలి అన్నారు. ఇటీవల చాలామంది పిల్లలు అనారోగ్యంతో మరియు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. అలా జరగకుండా ఉండాలి అంటే నిరంతరం విద్యార్థులకు,పాఠశాలలకు దగ్గరగా ఉంటూ సమస్యలు రాకుండా చూడాలి అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం మండల కమిటీని ప్రకటించడం జరిగింది. అధ్యక్షులుగా గుంటి.సురేష్ ప్రధాన కార్యదర్శి బానోత్.ఉపేందర్, కోశాధికారి కృష్ణ,. ఉపాధ్యక్షులుగా .అండెం.శైలజ గందసిరి.వెంకటేశ్వర్లు. సంయుక్త కార్యదర్శులుగా .దొంతగాని.ముక్కంటి..వెర్పుల.రాములు. ఈసి సభ్యులు అనగంటి.లింగయ్య ను ఎన్నుకోవడం జరిగింది. సహకారం అందించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి పి .చిట్టి బాబు జిల్లా సంయుక్త కార్యదర్శి దండా.లింగయ్య గారు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురభి.మధు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆవేదన బాధాకరం

## - జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్



**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్ :** రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. బోనకల్లు మండలం ఆళ్ళపాడు గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్,మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు డిప్యూటీ సీఎం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎండిపోయిన పంట పొలాలు. పట్టించుకోని అధికార యంత్రాంగం,కన్నెత్తి కూడా చూడని స్థానిక ఎమ్మెల్యే పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. బోనకల్ మండలంలో గత సంవత్సరం క్రితం పంట పొలాలను స్వయంగా కేసీఆర్ పరిశీలించి,పంట నష్ట పరిహారం అందజేశారు అని గుర్తు చేసిన కమల్ రాజు గారు, కనీసం డిప్యూటీ సీఎం ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల కష్టాలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, జంగ రవి, పారప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, యార్లగడ్డ నరసింహారావు, కొండలరావు, మోదుగుల నాగేశ్వరావు, తదితర రైతులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రాద్రి నుండి వైజాగ్ కు టి.ఎస్.ఆర్.టి.సి లహరి బస్సులు



**ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి :** భద్రాచలం నుండి విశాఖపట్నంకు లహరి సీట్ కం స్లీపర్ నాన్ ఏసీ బస్సులు, ఖమ్మంకు త్రీ స్టాఫ్ పాస్ట్ డీలక్స్ సర్వీసులు ప్రారంభించనున్నట్టు డిపో మేనేజర్ వి రామారావు బుధవారం విలేకరులకు తెలిపారు. గురువారం ఖమ్మంకు ఈ సర్వీసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 30 నుండి విశాఖపట్నంకు ఉదయం 9, రాత్రి 9 గంటలకు లహరి బస్సు బయలుదేరునని పేర్కొన్నారు. కావున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# చెక్పోస్టుల వద్ద తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి





**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా అంతర్రాష్ట్రయ సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. మధిర రాయపట్నం అంత రాష్ట్రీయ చెక్ పోస్ట్ వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసరావు తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని వారు సూచించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు. 24 గంటలు సిబ్బంది అక్కడ నిధులు నిర్వహించవలసి ఉండగా కనీసం త్రాగునీరు, ఫ్యాను మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది తెలియజేస్తున్నారు.

# అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన శంషాబాద్ లో రాజేంద్రనగర్ బీజేపీ అసెంబ్లీ కోర్ కమిటీ సమావేశం

## - ముఖ్యఅతిథిగా బొక్క నరసింహారెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా గొంతుక గొంతుక /తెలంగాణ బ్యూరో :** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర, ఈ నెల 28 మార్చి2024, ఉదయం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామం అమ్మపల్లి టెంపుల్ నుండి యాత్ర ప్రారంభం, జరుగుతుంది ఈ యాత్ర మొత్తం పార్లమెంటులో ఉంటుంది యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రేపటి ఈ యాత్ర ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొక్క నరసింహారెడ్డి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, విచ్చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ టి అంజన్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాసరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్ వి చంద్రయ్య దేవేందర్ భాస్కర్ రెడ్డి నాన్న వాళ్ళ కుమారి యాదవ్ శంకరప్ప సర్పంచ్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు



## పోలింగ్ బూత్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి :** మధిర మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో పోలింగ్ బూత్ ను బుధవారం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ లో ఫ్యాన్లు లైటింగ్ ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ తో పాటు మధిర మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనము ఆకస్మిక.తనఖీ చేసిన ప్రాజెక్టు మేనేజర్



**ప్రజా గొంతుక ప్రతినిధి/మార్చి 27 వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని108 వాహనాన్ని ప్రాజెక్టు మేనేజర్ నజీరుద్దిన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలోని అన్ని పరికరాల పనితీరును అదేవిధంగా అత్యవసర సమయంలో వినియోగించే మందులపై అరా తీశారు. ఈ విషయంపై సిబ్బందికి తగిన సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. తదుపరి అత్యవసర సమయాలలో ప్రజలు తప్పనిసరిగా 108 వాహనం వినియోగించుకోవాలని వారు ప్రజలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శివరాం వలిగొండ 108 సిబ్బంది ఈఎంటి గుండాల దినేష్, నరేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దవంగర మార్చ్ 27(ప్రజా గొంతుక ) :** పెద్దవంగర మండలం కోరిపల్లి గ్రామ ఎస్సి కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎర్ర నర్సయ్య-లక్ష్మి దంపతుల కనిష్ఠ పుత్రిక మౌనిక-సందీప్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్సజు సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర ఉపేందర్, సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, జలాలుద్దీన్, నర్సిరెడ్డి, వీరయ్య, యూత్ నాయకులు నాగేష్, నవీన్, పవన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఉపాధ్యాయుడి వీరంగం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //** భద్రాచలం ఏజెన్సీ చర్ల మండలంలో ప్రధానోపాధ్యాయుడి వీరంగం. చర్ల మండలం జిపి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బానోతు కృష్ణ మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారనీ, మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదుతున్నాడని ఆరోపిస్తున్న పిల్లల తల్లిదండ్రులు ఈ తాగుబోతు పంతులు తమ స్కూల్లో వద్దని హెచ్.ఎం ను ఒక గదిలో బంధించి తాళం వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు అనంతరం ఉన్నత విద్యాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు విద్యార్థుల కుటుంబ సభ్యులు తెలిపారు. హెచ్. ఎం. బానోతు కృష్ణ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

## ఈజిఎస్ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన డాక్టర్ రాజకుమార్




**పెద్దవంగర మార్చ్ 27(ప్రజా గొంతుక ) :** పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి, పోచారం గ్రామాలలో ఎంపీడీవో వేణుమాధవ్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు విటమిన్ టాబ్లెట్స్ వడ్డేకొత్తపెల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పని ప్రదేశంలో ఎండ తీవ్రత లేని సమయంలో ఉదయం సమయంలో పనిచేసుకోవాలని ఎండ తీవ్రత తాకక ముందే ఇంటికి వెళ్లాలని అదేవిధంగా పని ప్రదేశంలో నీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, కార్యదర్శులు మురళి, మణి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, మేట్లు కుమ్మరి రామ్మూర్తి, పాక అనిల్ కుమార్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో చరిత్ర సృష్టిస్తున్న కొత్తగూడెం ఏరియా



**ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా 2019-20 ఆర్థిక సంవత్సరంలో నెలకొల్పిన 134.56 లక్షల టన్నుల అత్యధిక ఉత్పత్తి రికార్డును 25.03.2024 నాటికి 135.16 లక్షల టన్నులు సాధించి సరికొత్త రికార్డును నమోదు చేసుకుంది. ఈ అత్యున్నత రికార్డు ఇటు కొత్తగూడెం చరిత్రలోనే కాకుండా సింగరేణి కంపెనీ చరిత్రలోనే అత్యధిక ఉత్పత్తి చేసిన ఏరియా గా చరిత్ర సృష్టించింది. అటు ఉత్పత్తిలోనే కాకుండా బొగ్గు రవాణాలో కూడా ఈ ఆర్థిక సంవత్సరములో 2024 మార్చి 25 నాటికే 150.06 లక్షల టన్నులు రవాణా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇందులో భాగంగా జేవిఆర్ సి.హెచ్.పి కి ఈ ఆర్థిక సంవత్సరమునకు నిర్దేశించిన 100 లక్షల టన్నులు బొగ్గు రవాణాకు గాను 2024 మార్చి25 నాటికే 100.28 లక్షల టన్నులు అనగా 2494 రేకుల బొగ్గు రవాణా ద్వారా రవాణా చేసి దాని సామర్థ్యాన్ని అధిగమించడం విశేషం. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ దిశ నిర్దేశాలతో మరియు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగింది. మరియు ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరం ( 2024-25)కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 157.50 లక్షల టన్నులను కూడా రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని తెలియజేయడం జరిగింది.

## నిరుపేదలకు చేయూత.జేడీ ఫౌండేషన్ ఉపాధి భరోసా



**ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి :** నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చి వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడగలగే స్థాయిని కల్పించడమే లక్ష్యంగా గత మూడు సంవత్సరాలుగా జేడీ ఫౌండేషన్ భరోసా ఉపాధి భరోసా పేరుతో చేస్తున్న కార్యక్రమాలు ఎంతో గర్వించదగ్గవని తెలిపారు భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఖంభంపాటి సురేష్ కుమార్. ఈ మేరకు పాత మార్కెట్ నందు రోజువారి కూలీలు పనిచేసే శైలజ మరియు మహేష్ అనే దంపతులకు చాలీచాలని జీవితాలు గడుపుతుండగా వారిచే సొంతంగా వ్యాపారం చేయించాలనే సహృదయంతో జేడీ ఫౌండేషన్ ఆర్థిక సాయం తో చిరు వ్యాపారం( హొటల్ని) ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్ ఈ నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటిగా ఉపాధి భరోసా పేరుతో జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారాలు ప్రారంభించింది భద్రాచలంలో నేనని, ఇప్పుడు ఈ కార్యక్రమం అనేక స్వచ్ఛంద సంస్థలు అనేక ప్రాంతాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో చేస్తూన్నాయని ఇటువంటి జెడి ఫౌండేషన్ లో తాను కూడా భాగస్వామి గా ఉన్నందుకు గర్విస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళి మోహన్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పధకాలకు బై బై. కష్టపడి పని చేసే వారికి జై జై అనే నినాదంతో భద్రాచలంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ఈ ప్రాజెక్టుకి సహకరించిన జేడీ లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి పవన్ కుమార్, వినీల దేవి, కడాలి నాగరాజు, కొంజెర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలి

**- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**

**- ఎస్ఎఫ్ఐ జనగామ మండల కమిటీ ఎన్నిక**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:** పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని ఎస్.ఎఫ్.ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం అన్నారు. బుదవారం జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)జనగామ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు. ఐటిఐ చేస్తున్న విద్యార్థులకు కోర్స్ అయిపోయిన వెంటనే స్థానిక పరిశ్రమలలో అప్రెంటిస్, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని అన్నారు. ఐటిఐ కళాశాలకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను ఐక్యం చేసి విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని అన్నారు




జనగామ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఈ సందర్భంగా జనగామ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా మనోజ్, కార్యదర్శిగా ఆర్యా, ఉపాధ్యక్షులుగా సుమ, నాగరాజు, వినయ్, సహాయ కార్యదర్శిగా మౌనిక మరియు సైదలను, కమిటీ సభ్యులుగా రాజు, పల్లవి, మోహన్, రాకేష్, సాగర్ లను ఎన్నుకున్నారు.

# సుల్తానాబాద్ బిజెపి పట్టణ శక్తికేంద్రం, బూత్ అధ్యక్షుల సమావేశం





**ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టణ శక్తికేంద్రం, బూత్ అధ్యక్షుల సమావేశం సుల్తానాబాద్ పట్టణంలోని సాయిరామ్ గార్డెన్ లో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ప్రభారి అరుముళ్ళ పోషం హాజరై మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ కు టికెట్ ఇవ్వడం జరిగిందని ,శక్తి కేంద్రం, బూత్ కమిటీల అధ్యక్షులు వారి బూత్ లలో ప్రతి ఓటరుకు నరేంద్ర మోడీ పరిపాలనను, ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అలాగే 3వ సారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుందని, ఈసందర్భముగా కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. సుల్తానాబాద్ పట్టణ శక్తికేంద్రం ఇంచర్జ్ లుగా గజభింకర్ పవన్, ఏలవేణి తిరుపతి, పంతంగి శ్రీకాంత్ వల్స సాయి కిరణ్, బుర్ర సతీష్ గౌడ్ ను నియమించారు. ఈకార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పార్లమెంట్ విస్తరక్ స్వామి, దళితమోర్చ కో కన్వీనర్ ఈర్ల శంకర్, జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు ఎస్ఎంసి వనజా, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ, ఉపాధ్యక్షురాలు మాటూరి లత, కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, కందునూరి మనోహర్, ఏలవేని కుమార్, మేకల రమేష్, గెల్లు కుమార్, అమ్ముల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్ర చంద్రమోహన్



## - కష్టపడిన కార్యకర్తలకుతగిన గుర్తింపుఉంటుంది
## - తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్ 27 :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ ఈరోజు సీఎం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్టాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు శ్రీ చల్ల.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ రాబోయే చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి కి భారీ మెజార్టీ మహేశ్వరం నియోజవర్గంలో తీసుకురావాలని చెప్పడం జరిగింది ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి కార్పొరేషన్ పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరుగుతుందని కష్టపడిన కార్యకర్తలను సమన్యాయం చేసుకుని చేవెళ్ల పార్లమెంటుపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకో రావాలని ఈ సందర్భంగా చేవెళ్లే పార్లమెంట్ కార్య కర్తల నాయకుల సమావేశం సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

# మంచిర్యాల జిల్లా లోని రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్

## రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా. పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,





**ప్రజా గొంతుక న్యూస్. బుధవారం.మంచిర్యాల :** జిల్లాలోని రౌడీషీటర్లలో మార్పు కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) కౌన్సిలింగ్ సదస్సు నిర్వహించారు. సీపీ నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీ మాట్లాడుతూ.గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" చట్టం ముందు అందరూ సమానులే అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు (రౌడీ షీటర్లు) మీ కుటుంబాలు మరియు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి అని సీపీ అన్నారు. నేరాల నియంత్రణలో మీరు భాగస్వామ్యు లు కావాలి అన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్., మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైనమరియునిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకువిద్యుత్,సరఫరాలో అంతరాయం....

## - విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బూల్ పాషా

**ప్రజా గొంతుక న్యూస్/ జిల్లాస్టాఫ్,రిపోర్టర్,గద్వాల జిల్లా :**
జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్ సబ్ డివిజన్ విద్యుత్,శాఖవారిపరిధిలోని,విద్యుత్,సబ్,స్టేషన్లలోనాణ్యమైన మరియునిరంత రాయవిద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకుమార్చి28.2024 గురువారం మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00గంటల వరకుఉండవెల్లిమండలం33/11కె.విఅలంపూర్ చౌరస్తా సబ్ –స్టేషన్ నుండివెళ్లే11కె.విపుల్లూరుఫీడరుపరిధిలోఒరిగిన విద్యుత్,స్థంబాలనుసరిచేయు పనులు మరియు మిడిల్,పోల్స్,ఎత్తేపనులు అలాగే లైన్లను తాకే చెట్లకొమ్మలనుతొలగించే పనులుచేయటంజరుగుతుందనీ విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్,భాషతెలియజేశారు. కావున 11 కె.విపుల్లూరు ఫీడర్ పరిధిలో ఉండే పుల్లూరు, కలుగొట్ల మరియు మిన్నిపాడు గ్రామాలకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00గంటల వరకువిద్యుత్,సరఫరా ల్లోఅంతరాయంఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సరఫరాలోని అంతరాయమునకు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ పాషా పత్రిక ప్రకటనలోతెలియజేశారు.



## కారు బైక్ డి.వ్యక్తి మృతి



**ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ :** నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పెద్దవూరలో కారు బైక్ ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి పోలేపల్లి గోపి (22)మృతి. మరొకరు మధు(24)పరిస్థితి విషమంతో నాగార్జున సాగర్ కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ తరలింపు.వీరు ఇద్దరు తిరుమలగిరి(సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించిన పోలీసులు.

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు కనుక గా అందించిన కోనేటి స్వామి



**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబ మైనటువంటి క్రీ.శ్రే జిట్ట కొమురయ్య కలవ్వ దంపతుల రెండవ కుమార్తె జిట్ట శ్రీవాణి వివాహానికి వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి వాణిశ్రీ దంపతులు పుస్తెమెట్టలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోనేటి స్వామికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణ అనసూర్య చవాన్ నరేష్ యాదగిరి సోమిరెడ్డి అన్వర్ యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ యోగి శ్రీకాంత్ సాయి మహేష్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై ఆర్థిక భారం సరికాదు

## - పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి
## - ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ డిమాండ్



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి :** టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే 200, 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా టెట్ పరీక్షకు అధిక ఫీజు పెట్టారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి, కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, రేపటి నుంచి టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజునే తీసుకోవాలని, అదే విధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీని వల్ల నిరుద్యోగుల పై ప్రయాణ భారం తగ్గనుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని, ప్రభుత్వం అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గా ముకేశ్,శంకర్



**పెద్దవంగర మార్చ్ 27(ప్రజా గొంతుక ) :** పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన కొయ్యడి ముఖేష్ మరియు ఎల్బీ తండా గ్రామానికి చెందిన జాటోతు శంకర్ లను భారతీయ జనతా పార్టీ పెద్దవంగర మండలం ప్రధాన కార్యదర్శులుగా నియమించినట్లు పెద్దవంగర మండల అధ్యక్షులు ఉడత శ్యామ్ పేర్కొన్నారు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మరియు స్థానిక ఎన్నికల్లో పార్టీ గ్రామ గ్రామంలో బలోపేతానికి కృషి చేస్తారని,పార్టీకి నిబద్ధతతో పని చేస్తామని, నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను,సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో విస్తృతంగా తెలియపరస్తామని సమన్వయంతో కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి,బూత్ అధ్యక్షులు పనికర యాకయ్య,ఈదురు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలతో తప్పదోవ పట్టిస్తున్నారు

## - పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని ధ్వజం



**ప్రజాగొంతుక : మార్చి 27(చెన్నూరు) :** చెన్నూరు పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు అందిస్తూ, పాత్రికేయులను పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నరు అని పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని ఉన్నారు . ఐదు రోజుల క్రితం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేయగా, ఎనిమిది మంది మహిళలపై కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ఎదుట 5లక్షల పూచికత్తుతో బైండొవర్ చేసినట్లు సిఐ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేసినందుకు కేసు నమోదు చేసినప్పటికీ, వారిని తహసీల్దార్ ఎదుట బైండొవర్ చేయలేదని నిరసనలో పాల్గొన్న బాధిత మహిళ పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని పేర్కొనగా, తప్పుడు పత్రికా ప్రకటనల ఉదంతం వెలుగులోకి వచ్చింది. త్రాగునీటి వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తే, త్రాగునీటి సమస్య తీర్చకపోగా, ఎమ్మెల్యే తమపై అక్రమ కేసులు నమోదు చేయించి, బోగస్ బైండొవర్ పత్రికా ప్రకటనలు విడుదల చేసారని ఆమె ఆరోపించారు. స్థానిక సిఐ అధికార పార్టీకి కొమ్ము కాస్తూ, అమాయక ప్రజలను అక్రమ కేసులు బణాయిస్తూ వారి ఉసురు తీస్తున్నాడని ఆమె ఆరోపించారు. ఇప్పయికైనా పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు ఇవ్వడం మాని, అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందెందుకు అమాయకులపై తప్పుడు కేసులు బణాయిస్తూ తలవంపులు తెచ్చుకోవద్దని పోలీసులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్, చెన్నూరు డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్ పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో ప్లేట్లెట్స్ దానం చేసిన కాంగ్రెస్ నాయకుడు



**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన భేతి లక్ష్మి గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతుండగా జగిత్యాల లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య చికిత్స కోసం చేరగా అత్యవసర పరిస్థితుల్లో ఆమెకు ప్లేట్లెట్స్ అవసరమని వైద్యులు చెప్పగా పేషంట్ కుటుంబ సభ్యులు రామాజీపేట గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు ని అడగగా అతను వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి జగిత్యాల లోని భారతీ బ్లడ్ బ్యాంకుకు వెళ్లి ప్లేట్లెట్స్ దానం చేశాడు పేషెంట్ ప్రాణాలు కాపాడడానికి ముందుకు వచ్చిన హరీష్ రావు ని కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి మార్చి 27 :** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కే ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఉపాధ్యాయులు ప్రభాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మహానంద, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ ఈరప్ప తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠశాల హెచ్ ఏం గా కిరణ్, టీచర్ లుగా ఐశ్వర్య మల్లమ్మ, ప్రియాంక, ఐశ్వర్య, మంజుల, వికాస్, మనోజ్ ,తరుణ్, శివరాజ్ ,భగవంతు, రాహుల్, కిరణ్, ప్రతాప్ తదితరులు ఉన్నారు తదనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల తరుపున బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మహానంద మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికై విద్య చాలా ముఖ్యమని, విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు చెప్పారు..

## వధువు హరిప్రియను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ :** మాచర్ల లోని స్వగృహం నందు హరిప్రియ ను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిపి,మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,షేక్ ముస్తాఫ,చామల రామకృష్ణారెడ్డి,కొంపల్లి శ్రీనివాస్ యాదవ్,చంద్రశేఖర్ యాదవ్, గడ్డం సజ్జన్,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, పాతనబోయిన కోటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి నాకు పట్ట చేయండి




**ప్రజా గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పాకాల పోశయ్య కొన్నే గ్రామానికి చెందిన,నేను 60 సంవత్సరాల నుంచి 161 ,162 సర్వే నెంబర్లలో వ్యవసాయ నిమిత్తం కందులు జొన్నలు ఉలువలు వేసుకొని నా కుటుంబాన్ని పోషించుకునే వాన్ని అని నేను నా జాగా నాలుగు ఎకరాల భూమిని పాసుబుక్ చేయమని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ వందలసార్లు తిరిగాను అయినా ఫలితం లేకుండా పోయింది గతంలో కూడా నేను అప్పటి వీఆర్వోను కలుస్తే 4 లక్షలు ఇవ్వమని అన్నాడు ఆ సోమత లేక అనేకసార్లు మండల ఆఫీసులో అప్లికేషన్లు పెట్టుకున్నాను అయినా ఏ ఒక్క ఆఫీసరు నా దగ్గర ఉన్నటువంటి పేపర్లు తీసుకున్నారు తప్ప వాళ్లు నాకు న్యాయం చేయలేదు నేను మీ సేవలో సాదా బై నామ లో కూడా అప్లై చేసుకున్నాను అయినా గత ప్రభుత్వం నాకు పాస్ బుక్ మంజూరు చేయలేదు ఈమధ్య నా జాగాలో ఖానీలు పాతకున్నారు వారిని ఎందుకు పాదుకున్నామని అడుగుతే ట్రాక్టర్ పెట్టి చంపుతామని బెదిరించి కనీలు పాతకున్నారు ఎవరికి చెప్పలేక ప్రాణాలు పోతాయని భయంతో ప్రభుత్వం ద్వారా అయినా నాకు న్యాయం చేకూరుస్తారని నాలుగు ఎకరాలు ల్యాండ్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ దాకా కాలినడకన వెళ్లి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

# సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి



- ములుగు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి.
- పోలింగ్ శాతం పెంచే విధంగా ప్రత్యేక కార్యాచరణ

**ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి:** ములుగు మార్చి 27: ములుగు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించా లని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి కోరారు. బుదవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి చిత్రమిశ్రా, జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచే విధంగా ప్రత్యేక కార్య చరణ రూపొందించినట్లు ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ధైర్యంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , ఏటూరు నాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో సమృద్ధిగా త్రాగునీరు అందించాలి

- పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్,ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా
- త్రాగునీరు సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలి



**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:** ములుగు మార్చి 27: వేసవి కాలంలో ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందించాలనీ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. బుధవారం ఏటూర్ నాగారం, మండలం లోని రాంనగర్ గోదావరి నది ఇంటెక్ వెల్ , వాజేడు మండలం లోని పుసూరు ఇంటెక్ వెల్ ను పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ , ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీరు పంపిణీ చేయడం లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని , దానిలో భాగంగానే ఇంటెక్ వెల్ నీటి నిల్వ లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవరు కూడా నీటిని నిరుపయోగంగా వాడకూడదని నిత్యావసర అవసరాలకోసం ముడి నీరును ఉపయోగించు కోవాలని సూచించారు. జిల్లా లో ఉన్నటువంటి పంపు హౌజ్ ల ద్వారా అన్ని గ్రామాలకు త్రాగు నీరు అందించాలని పంపిణీ విషయం లో సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఏటూర్ నాగారం మండలం రాంనగర్ ఇంటెక్ వెల్ ద్వారా 57 గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని , వాజేడు మండలం పూసూరు ఇంటెక్ వెల్ ద్వారా వెంకటాపూరం, కన్నాయిగూడెం, వాజేడు, ఏటూర్ నాగారం మండలాల లోని రెండు వందల యాభై ఆరు గ్రామాలకు, త్రాగునీటిని అందించడం జరుగుతుందని మంగపేట మండలంలోని మూడు గ్రామాలకు కూడా పుసురు నుంచే త్రాగునీటిని అందించడం జరుగుతుందని , రామప్ప పంప్ హౌస్ ద్వారా గోవిందరావుపేట ములుగు వెంకటాపూర్ మండలాలలోని 165 గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 2,346 బోర్ వెల్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని త్రాగునీటి విషయంలో సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ చీఫ్ కృపాకర్ రెడ్డి గోదావరి నది లోని రాంనగర్ , పూసూరు ఇంటెక్ వెల్ ల పనితీరు, నీటి సామర్థ్యం, నీటి పంపిణీ విధానం తదితర అంశాలను ఉన్నత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎస్ ఈ మల్లేశం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు .... రైతు కుటుంబాన్ని ఆదుకోండి..!

- జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి
- రఘుపతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొమ్మూరి



**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం :** అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రఘుపతి కుటుంబాన్ని జనగామ జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామంలో మృతి చెందిన రైతు రఘుపతి కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సుమన్ అనే వ్యక్తి తప్పుడు సలహా ఇచ్చి సుమారు 6.50 లక్షలు డిమాండ్ చేసి నాలుగున్నర లక్షలు తీసుకొని ఆ పని చేయకపోవడం వల్ల అప్పుల బాధ తట్టుకోలేక రఘుపతి ఆత్మహత్య చేసుకున్నాడు.దీనికి కారణం బచ్చన్నపేట తాసిల్దార్ ఆఫీస్ లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ సుమన్ అనే వ్యక్తి తప్పుడు సలహా వల్ల చనిపోయాడు.కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఇది జరిగి 06 రోజులు అవుతుంది.బిఆర్ఎస్ నాయకులు మతి లేని మాటలు మాట్లాడుతున్నారు.గత పది ఏళ్లలో పరిపాలనలో ఉండి అవినీతికి పాల్పడి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి సరైన ప్రతిఫలం చేయనందున రైతు ఆత్మహత్య చేసుకున్నాడు అని మాట్లాడటం సరైంది కాదని,బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఈ రైతుకు అన్యాయం జరిగిందని,రైతు కుటుంబాన్ని ఏవిధంగా ఆదుకుంటారో బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలపాలని అన్నారు.కల్వకుంట్ల కుటుంబం మొత్తం చేసిన అవినీతి మొత్తం బయటపడుతుందని,వారు తెలంగాణను దోచుకున్నారు అని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలి అని హెచ్చరించారు.ఇకముందు ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకోం అని,పల్లా రాజేశ్వర్ రెడ్డి పైన హైకోర్టులో పిటిషన్ వేశాను.వాస్తవం ప్రజలకు తెలుస్తది,ప్రజలే గుణపాఠం చెప్తారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైతు కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ మండల ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు నిడిగొండ శ్రీనివాస్,జంగిటి విద్యనాథ్,ఎండి మసూద్,అల్వాల ఎల్లయ్య,చెరుకూరి శ్రీనివాస్, నారాయణరెడ్డి,మాస పేట రవీందర్ రెడ్డి, మేకల రాజు,జంగిటి నరేష్,దిడిగా రమేష్,పలు గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



